# <u>జల వాయు విహార్</u>

# <u>పంప్ ఆపరేటర్ : విధులు & బాధ్యతలు</u>

1. పంపు ఆపరేటర్ తన రోజువారీ పని విషయంలో మేనేజర్ /మరియు సభ్యుడు **1/C** నీటిద్వారా కార్యదర్శికి బాధ్యతవహిస్తాడు.
2. పంప్ ఆపరేటర్ పని గంటలు ఉదయం **05.45** గంటల నుండి ప్రారంభమవుతాయి. అతను ఓవర్ హెడ్ ట్యాంకులు **1 & 2** నుండి కేటాయించిన సమయాలలో ఇంటింటికి నీటిని విడుదల చేయడం అతని ప్రధాన విధి. అతను రెండు **OH** ట్యాంకుల వద్ద సంపులను రీఫిల్ చేయవల్సిన బాధ్యత కూడా కలిగి ఉన్నాడు, అత్యవసర/ప్రధాన నీటి సరఫరాలో వైఫల్యం సంభవించిన పక్షంలో రాబోయే రెండురోజులపాటు నివాసితులకు నీటిని విడుదల చేయగలిగేలా చూసుకోవాలి. **OH** ట్యాంక్ **1** వద్ద ఉన్న సంప్ ల సామర్థ్యాలు **150 Kl** మరియు **70 KL** కాగా **OH** ట్యాంక్ **2** వద్ద ఉన్న సంప్ ల సామర్థ్యాలు రెండు సంప్లలో **150 KL**.
3. పంపు ఆపరేటర్ కు అదనపు చెల్లింపు 2 గంటల ఓవర్ టైం ప్రతినెలా రోజు విడిచి రోజులలో నిర్ణయించ బడింది (నెలలో రోజుల సంఖ్య ప్రకారం దాదాపు **30** గంటలు).
4. **HMWS&SB** నుండి నీరు రాత్రిపూట రోజు విడిచి రోజు లలో వస్తుంది. రాత్రి **HMWSSB** నుండి నీటిని స్వీకరిస్తే మాత్రమే ఈ అదనపు చెల్లింపు చేయబడుతుంది.
5. కాలనీ వాసులకు ప్రస్తుత నీటివిడుదల సమయాలను ఈ క్రింది విధంగా అనుసరించాలి:
   a. **OH** ట్యాంక్ **1: 0600** గంటల నుండి **0650** గంటల వరకు మరియు మళ్లీ మధ్యాహ్నం **1300** గంటలనుండి **1320** గంటల వరకు.
   b. **OH** ట్యాంక్ **2: 0630** గంటల నుండి **0750** గంటల వరకు మరియు మళ్లీ **1200** గంటలనుండి **1225** గంటల వరకు.
   c. పైన పేర్కొన్న సమయాలలో ఏదైనామార్పు అతనికి **BOM** కార్యదర్శి/ప్రెసిడెంట్/**1/C** నీటి సభ్యుల ద్వారా తెలియజేయ బడుతుంది.

6. పంప్ ఆపరేటర్ అన్ని వేళల్లో సంపులను మరియు ఆ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. సంప్ లో పడకుండా ఉండటానికి సంప్ పై పడిన ఆకులను అన్నింటిని శుభ్రం చేయడం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.
7. పంప్ ఆపరేటర్ అన్ని వేళల్లో **HMWS&SB** లో డ్యూటీలో ఉన్న వాటర్ మాన్ తో అన్నిసమయాలలో సంపర్కం, సన్నిహితత్వం కలిగి ఉండాలి. ప్రత్యేకించి ప్రధాన లైన్ నీటి సరఫరా సమయం గురించి. ఇది రిజర్వు సంపులను నింపడానికి ఉప యోగ పడుతుంది. ప్రధాన లైన్ విడుదల సమయాలలో సాధారణ సరఫరా రేటు **@70-100 KL/hr.** పంపు ఆపరేటర్ నీటి విడుదల కోసం అనవసరంగా వేచి ఉండి సమయాన్ని వృథా చేయ రాదు.
8. సంపుల చుట్టూ పరిశుభ్రతను ఎల్ల వేళల ఉంచడానికి అవసరమైన ఏవైనా సహాయం కోసం పంప్ ఆపరేటర్ **JVV** మేనేజర్ని సంప్రదించాలి. అదేవిధంగా, అతను తప్పని సరిగా నీటివ్యవస్థ పరికరాలు, లైన్లను గమనించాలి మరియు లైన్ లీకేజెస్ , వాల్వులు పని చేయకపోవడం, విద్యుత్ లోపాలను గమనించి మేనేజర్ కు ఇతర సంబంధిత వ్యక్తులకు తెలియ చేయాలి. తద్వారా ముందస్తు మరమ్మతులకు ఏర్పాట్లు చేయబడతాయి. ఏ దశలోనూ నీటి విడుదల/స్వీకరణ లైన్లలో ఏవైనా లోపాలను నిర్లక్ష్యం చేయకూడదు.
9. పంపు ఆపరేటర్ **OH** ట్యాంకులు మరియు సంప్లను, ప్రతి సంవత్సరం శుభ్ర పరిచే విషయం, వాటర్ **I/C** ద్వారా **BOM** కు తెలియ చేయాలి.
10. పంప్ ఆపరేటర్ సేవలు అత్యవసర సేవలు కావడం వలన అతను ఏదైనా మెడికల్/సెలవలు, ముందుగానే ప్లాన్ చేసుకోవాలి. తద్వారా కాలనీ ఇళ్లకు నీటి సరఫరాను అందించడానికి సకాలంలో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయబడుతుంది.
11. పంప్ ఆపరేటర్ తప్పని సరిగా నిర్దిష్ట సమయానికి విధులకు యూనిఫామ్ లో హాజరు అవ్వాలి మరియు పనిగంటలు పూర్తయిన తర్వాత నే ఆఫీసునుంచి వెళ్లిపోవాలి.
12. పంప్ ఆపరేటర్, మేనేజర్/సెక్రటరీ/నీటి **i/c** ల ముందస్తు అనుమతి లేకుండా పని వేళల్లో ఆఫీస్ స్థలాన్నివదిలి వెళ్లకూడదు.

13. పంప్ ఆపరేటర్ కి ప్రకటించిన పబ్లిక్ సెలవు దినాలు, వారాంతపు సెలవులు కాకుండా నెలలో ఒకరోజు సెలవు ఉంటుంది. పంప్ ఆపరేటర్ కి వారాంతపు సెలవు లేదా ప్రకటించిన సెలవు దినాలలో విధులు నిర్వహించి సెలవును ఉపయోగించుకోకపోతే, అదనపు రోజులకి, జీతం ప్రకారం అధిక వేతనం ఇవ్వబడుతుంది.
14. మేనేజర్ ద్వారా అందచేయ బడిన టూల్ కిట్ కు, ఇతర "కీ" లకు అతను బాధ్యుడు. తన నిర్లక్ష్యం కారణంగా అవి పోవడం గానీ, పని చేయక పోవడం గానీ జరిగితే వాటిని తిరిగి ఏర్పరచే మొత్తాన్ని పరిహారంగా అతని నుండి వసూలు చేయడ మవుతుంది.
15. నిర్వాహకులబోర్డు కేటాయించిన ఏ విధమైన ఇతర పనులను చేపట్టడానికి సంసిద్ధంగా ఉండాలి.

<u>చేయ వలసినవి</u>

a) నివాసయూనిట్లకు నీటిని విడుదల చేయడానికి ఎల్లప్పుడూ సమయపాలన పాటించండి.

b) ప్రతిరోజూఉదయం 6:00 గంటలకు మనకు నీరు వచ్చే మీటర్ రీడింగ్ తీసుకోవడం మరవకండి

c) వాల్వులు గట్టిగా మూసివేయబడ్డాయని నిర్ధారించుకోండి- ముఖ్యంగా నీరు వ్యర్థం అవకుండా ఉండటానికి, నీరు విడుదల చేసే వాల్వులు గట్టిగ బిగించండి.

<u>చేయకూడనివి</u>

d) పనిప్రదేశాన్ని వదిలి వెళ్లడం.

e) OH ట్యాంకులు ఓవర్ ఫ్లో అవడం, ముఖ్యంగా సమ్పులకు తిరిగి నీరు రాని OH ట్యాంక్ 2 వద్ద.

f) పంపులను 4 గంటలకు మించి ఎప్పుడూ వాడవద్దు.

గమనిక: సంపులోకి నీరు తీసుకునేటప్పుడు లేదా నివాస యూనిట్లకు నీరు విడుదల చేసేటప్పుడు ఏదైనా నీటి వృధా తీవ్రంగా పరిగణించబడుతుంది, మరియు క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయి.

(వావిలాల గౌరీపతి)

వింగ్ కమాండర్ (విశ్రాంత)

అధ్యక్షుడు

తేదీ: జల వాయు విహార్

నాకు అప్పగించిన పై విధులను నేను అర్థం చేసుకున్నాను మరియు నా సామర్థ్యానికి అనుగుణంగా నేను దానిని పాటిస్తానని హామీ ఇస్తున్నాను .

సంతకం